# నేడు సింగరేణి ఆవిర్భావ వేడుకలు



ముస్తాబైన సభా వేదిక



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్జీ-1 జీఎం, అధికారులు

గోదావరిఖని, డిసెంబర్ 22: సింగరేణి ఆవిర్భావ వేడకలు స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో సోమవారం జరుగనున్నాయి. విద్యుత్ కాంతులతో విరజిమ్ముతున్న క్రీడా మైదానం లో ఆకట్టుకునేలా అలంకరించిన సభా వేదిక, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బారికేడ్ల ఏర్పాటు, వివిధ విభాగాల నుంచి ఎగ్జిబిట్స్ ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఏర్పాట్లను ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ పర్యవేక్షించారు. వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై జీఎం పరిశీలించారు. ఇక్కడ డీజీఎం గోపాల్‌సింగ్, అధికారులు శ్రీనివాస్, వరప్రసాద్, సారంగపాణి, శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

## కొత్త పంచాయతీల ఏర్పాటుకు కసరత్తు..!

- కమాన్‌పూర్ మండలంలో మరో రెండు
- రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్న అధికారులు
- తెరపైకి మరో మూడు జీపీల పేర్లు

కమాన్‌పూర్, డిసెంబర్ 22: కమాన్‌పూర్ మండలంలో తాజాగా మరో రెండు కొత్త పంచాయతీల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత అధికారులు రూపొందిస్తున్నారు. ఇప్పటికే మండలంలో తొమ్మిది పంచాయతీలు ఉండగా, తాజాగా మరో రెండు కొత్తవి ఏర్పాటయితే ఈ సంఖ్య పదకొండుకు చేరుతుంది. కొత్త పంచాయతీల జాబితాలో కమాన్‌పూర్ పంచాయతీ పరిధిలోని కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె గ్రామాలను కలుపుతూ నూతన పంచాయతీ ఏర్పాటు కానుంది. జూలపల్లి పంచాయతి పరిధిలోని ములకలపల్లి గ్రామం కూడా నూతన జీపీగా ఏర్పడనుంది. ఈ పంచాయతీల ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు మండల అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా తాజాగా మండలంలో తెరపైకి మరి కొన్ని కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇందులో పెంచికల్ పేట పంచాయతీలో అప్పటి పూర్వపు కమాన్‌పూర్ ఉమ్మడి మండలంలోని పెద్దంపేట సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలు కొందరు పెంచికల్‌పేట పంచాయతీ పరిధిలో కొత్తగా ఇళ్లు ఏర్పాటు చేసుకున్నారు. వారు కూడా యథావిధిగా తమ ప్రాంతాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను వ్యక్తం చేస్తున్నారు. నాగారం పంచాయతీ పరిధిలోని లింగాల రెవెన్యూ గ్రామాన్ని కూడా జీపీగా ఏర్పాటు చేయాలనే వాదనలు వినిపిస్తున్నాయి. గుండారం జీపీ పరిధిలోని రాజాపూర్‌ను కూడా కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నట్లు ప్రచారం సాగుతున్నది. కమాన్‌పూర్ మండలంలో గ్రామ పంచాయతీల ఏర్పాటు ప్రతిపాదన తెరపైకి రావడంతో మరి కొన్ని కొత్త పంచాయతీల పేర్లు కూడా ప్రస్తావనకు వస్తుండడంతో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మండలంలో మరెన్ని గ్రామ పంచాయతీలు ఏర్పడుతాయో.. తేలాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.



డైరీని ఆవిష్కరిస్తున్న తెలంగాణ తొలి సీఎం కేసీఆర్

## డైరీని ఆవిష్కరించిన తొలిసీఎం కేసీఆర్

పెద్దపల్లి టౌన్, డిసెంబర్22: జిల్లా కేంద్రంలోని శ్రీ బాలాజీ పంప్స్, మోటార్స్ డీలర్ పడాల సతీశ్‌గౌడ్ ముద్రించిన టెక్స్‌మో ప్రైవేట్ కంపెనీకి చెందిన నూతన సంవత్సర డైరీని ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీలర్ పడాల సతీశ్ గౌడ్ మాట్లాడారు. పార్టీ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ డైరీని ఆవిష్కరించడంతోపాటు ఆశీర్వదించారని తెలిపారు.

## సేవా కార్యక్రమాలకు చేయూత



చెక్కు అందిస్తున్న రఘువీర్‌సింగ్ తల్లి ప్రభావతి

జూలపల్లి, డిసెంబర్ 22 : మండలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ముందుకు వచ్చారు. ఈ క్రమంలో రఘువీర్‌సింగ్ తన తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మహావీర్‌సింగ్ ఆరో వర్ధంతిని పురస్కరించుకొని 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు తన తల్లి ప్రభావతి ద్వారా రూ. 50 వేల చెక్కు అందించారు. జూలపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం మహావీర్ సింగ్ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ.. 16 ఏళ్ల నుంచి తమ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. 2024-2025 బ్యాచ్ పదో తరగతి మండల టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, ఓదెల మాజీ జడ్పీటీసీ సభ్యుడు గంట రాములు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు లోక లింగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పొలగాని సతీశ్, మెండె మల్లేశం, చొప్పరి శేఖర్, నిట్టు కొమురయ్య, తొంటి రాజేశం,రేశవేని మల్లేశం, లక్కాకుల శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, లంక తిరుపతి, అంకూస్, మేర శ్రీనివాస్, తాజొద్దీన్, గుండు సాగర్ గౌడ్ పాల్గొన్నారు..

# సింగరేణి ఉత్తమ ఉద్యోగులు వీరే

గోదావరిఖని, డిసెంబర్ 22: సింగరేణి ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం ఆర్జీ-1 ఏరియాలో ఉత్తమ ఉద్యోగులను ప్రకటించింది. ఏరియా వర్క్‌షాప్‌కు చెందిన తెల్ల బియ్యం దేవయ్య, జీడీకె ఓసీపీ 5 పిట్టర్ వీ సోమనర్సయ్య, జీడీకె 11 ఇంక్లైన్ ఇఇ(ఈఅండ్ఎం) కే కొమురయ్య, సీనియర్ పర్సనల్ మేనేజర్ బంగారు సారంగపాణిలను ఎంపిక చేశారు. సోమవారం సింగరేణి జవహల్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ ఈ ఉత్తమ ఉద్యోగులను సన్మానించినున్నట్లు ఆర్జీ-1 అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

**ఆర్జీ-2లో**

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 22ః సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో ఉత్తమ కార్మికులను ఆదివారం డీజీఎం పర్సనల్ అధికారి అనిల్‌కుమార్ ప్రకటించారు. ఓసీపీ-3 సీహెచ్‌పీ ఇంజనీర్ జీ.ప్రదీప్‌కుమార్, అడిషనల్ మేనేజర్ తాళ్లూరి శ్రీధర్, ఏరియా వర్క్‌షాపు ఎలక్ట్రీషియన్ రఘు, ఓసీపీ-3 ఈపీ ఆపరేటర్ తాండ్ర సత్యానారాయణలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరిని సోమవారం జరగబోయే ఆవిర్భావ వేడుకల్లో జీఎం వెంకటయ్య చేతుల మీదుగా సన్మానించనున్నట్లు తెలిపారు.

**ఆర్జీ-3,ఏపీఏ ఏరియాలో..**

రామగిరి, డిసెంబర్ 22: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల నుంచి ఉత్తమ కార్మికులను జీఎంలు సుధాకర్ రావు, కే వెంకటేశ్వర్లు ఆదివారం ప్రకటించారు. ఆర్జీ-3 ఓసీపీ-1 నుంచి అడిషనల్ మేనేజర్ కోటయ్య, సివిల్ విభాగం డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్ రామకృష్ణ, ఓసీపీ-2 ఈపీ ఆపరేటర్ లక్ష్మీనారాయణ, ఓసీపీ-1 జనరల్ మజ్దూర్ రాజయ్య, ఏపీఏ నుంచి డిప్యూటీ మేనేయర్ అశోక్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్ యాదగిరి, సీనియర్ మైనింగ్ సర్దార్ సంపత్ రావు, మల్టీ జాబ్ వర్కర్ మరియా దాస్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలో సోమవారం జరగనున్న ఆవిర్భావ వేడుకల్లో సన్మానించనున్నారు.

## హామీలు నెరవేర్చాలి

కోల్‌సిటీ, డిసెంబర్ 22: కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖనిలో డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నా రు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రభుత్వం పూర్తి స్థాయిలో భర్తీ చేయడంలో విఫలమైందన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించే వరకు నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పి అది కూడా మర్చిపోయిందన్నారు. అనంతరం 13 మందితో డీవైఎఫ్ఐ పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంబాల శంకర్, ప్రధాన కార్యదర్శిగా అట్ల శివకుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సందీప్, శివవర్ధన్, శేఖర్, తాజ్, నవీన్, రవి, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 26న సీపీఐ ఆవిర్భావ వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 22:ఈనెల 26న సీపీఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి గౌతం గోవర్దన్ పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సీపీఐ పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న కాన్పూరులో పార్టీ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా కార్యకర్తలు వాడవాడనా పార్టీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కే రాజారత్నం, ప్రకాశ్, ఆంజనేయులు, భాస్కర్, అన్నారావు, రాజయ్య, రామ్మూర్తి, మహేందర్ తదితరులున్నారు.

## నేడు ఉచిత మధుమేహ పరీక్షలు

రామగిరి, డిసెంబర్ 22: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో సెంటినరీకాలనీలోని రాణీ రుద్రమదేవి స్టేడియంలో సోమవారం ప్రకృతి వైద్య నిపుణురాలు శరణ్య మధుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీం సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9000330319లో సంప్రదించాలని సూచించారు.

## సమష్టి కృషితో సేవా కార్యక్రమాలు చేపట్టాలి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 22: నూతనంగా ఏర్పాటైన చాంబర్స్ ఆఫ్ కామర్స్ సమిష్టి కృషితో సమాజ హితం కోసం సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే విజయ రమణారావు ఆకాంక్షించారు. పట్టణంలోని జెండా సమీపంలో పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వ్యాపారులు ఉన్నత లక్ష్యంతో చాంబర్స్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ పెద్దపల్లి చాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమల్ కిశోర్ శారడ, ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్, కోశాధికారి జయప్రకాశ్, ఉపాధ్యక్షుడు నార వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి పరమేశ్వర్, కార్యవర్గ సభ్యులు నర్సింగరావు, గంగుల రవి, ప్రకాశ్, శ్రీనివాస్, పట్టణ ప్రముఖులు బాలకిషన్ జాకోటియా, వేముల రామ్మూర్తి, ఏంపీ మోహిద్, పైడా లక్ష్మయ్య, దేవరకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆవుల శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

## పరామర్శ

ధర్మారం, డిసెంబర్ 22: ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత భర్త శ్రీనివాస్‌ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదిఆవరం పరామర్శించారు. శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈశ్వర్ శ్రీనివాస్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, ధర్మారం మాజీ సర్పంచ్ పూస్కురు జితేందర్ రావు, మాజీ ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, నాయకులు కూరపాటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, నార ప్రేమ్ సాగర్, కాంపల్లి అపర్ణ ఉన్నారు.

# శాస్త్రీయ కళల అభివృద్ధికి పాటుపడుతా

గోదావరిఖని, డిసెంబర్ 22: కూచిపూడి, ప్రేరణ శాస్త్రీయ కళల అభివృద్ధికి పాటుపడుతానని కూచిపూడి నృత్య కళాకారిణి గుమ్మడి ఉజ్వల పేర్కొన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆమె మాట్లాడారు. ఉత్తర తెలంగాణలో ప్రధానంగా కరీంనగర్ నుంచి ఆదిలాబాద్ వరకు శాస్త్రీయ కళలను సరైన పద్ధతిలో కొనసాగించేందుకు ప్రభుత్వ పాఠశాలలో కూచిపూడి, మృందంగం, ఇతర కళా అంశాలను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరిచయం చేసేందుక మూడు నెలల పాటు ఉచితంగా శాస్త్రీయ కళలపై ప్రభుత్వ సహకారంతో బోధన ప్రదర్శన చేపడుతున్నట్లు తెలిపారు. ఇక్కడ కళాకారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తిరుమలయ్య, మ్యాజిక్ హరి, మద్దెల దినేశ్, మేకప్ అంజిబాబు, మాదిరి వాసు, రేణికుంట్ల రాజమొగిళి, శ్రీనివాస్, శారద, వసంత, గుమ్మడి పెద్దులు ఉన్నారు.

# రూ.33వేల కోట్ల బకాయిలు చెల్లించాలి

గోదావరిఖని, డిసెంబర్ 22: సింగరేణి సంస్థ మనుగడ కోసం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.33వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన యూనియన్ ఆర్జీ-1 బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తిలో ప్రమాదాలు జరుగుతున్నాయని, కొత్త యంత్రాల కోసం బడ్జెట్ అవసరం ఉందన్నారు. కంపెనీ వద్ద బడ్జెట్ లేదని, ఎన్టీపీసీకి సరఫరా చేస్తున్న బొగ్గు డబ్బులతో కార్మికుల జీతాలు అతి కష్టంగా చెల్లిస్తున్న విష యాన్ని రాష్ట్ర ప్రభుత్వ బకాయిలు ఇస్తే సంస్థ మనుగడ కొనసాగుతోందన్నారు. అనంతరం ఆయన సమావేశంలో యూనియన్ సభ్యత్వంకు కార్మికులు సహకరించి యూనియన్‌ను బలోపేతం చేయ్యాలన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-1 బ్రాంచీ కార్యదర్శి ఆరెల్లి పోశం, నాయకులు గౌతం గోవర్ధన్, రంగు శ్రీను, వెంకట్‌రెడ్డి, గండిప్రసాద్, మహేందర్, మిట్ట శంకర్, శ్రీనివాసరావు, సోహేల్, చెప్యాల భాస్కర్, ఆకునూరి శంకరయ్య, కనకరాజ్, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సుల్తానాబాద్‌రూరల్,డిసెంబర్22:మండలంలోని భూపతిపూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గట్టెపల్లి గ్రామానికి చెందిన సురేశ్, సంపత్ కుమార్ ఆదివారం గర్రెపల్లి నుంచి ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ వైపు ఆటోలో వెళ్తుండగా, సుల్తాన్‌పూర్ వైపు నుంచి గర్రెపల్లి వైపు వస్తున్న కారు ఆటోను ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే కరీంనగర్ దవఖానకు తరలించారు.

## ఎల్‌వోసీ అందజేత

కమాన్‌పూర్, డిసెంబర్ 22: గుండారం గ్రామానికి చెందిన కందుల ఓదెలు హైదరాబాద్ లోని నిమ్స్ వైద్యశాలల్లో గుండె సర్జరీకి చికిత్స పొందుతున్నాడు. చికిత్స కోసం మంత్రి శ్రీధర్‌బాబు సిఫారసు మేరకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నుంచి రూ. 3.75 లక్షల విలువైన ఎల్‌వోసీని మంజూరు చేసింది. మంత్రి సహాయకులు ఆదివారం బాధితుడి కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్‌వోసీ పత్రం అందజేశారు బాధిత కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైద్య సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం

గోదావరిఖని, డిసెంబర్ 22: సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్‌రావు ప్రకటనలో ఆరోపించారు. వైద్య సౌకర్యాలపై పలుమార్లు కార్మిక నేతలు, ప్రజాప్రతినిధులు, యాజమాన్యానికి విన్నవించినా ఫలితం శూన్యమని పేర్కొన్నారు. ఈ విషయమై సింగరేణి సీఎండీ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి ప్రస్తుతం సీపీఆర్ఎంఎస్ కార్డు ద్వారా కల్పిస్తున్న రూ.8లక్షలకు బదులు రూ.10లక్షలు కల్పించాలని యాజమాన్యానికి సూచించినట్లు తెలిపారు. రెండు నెలలు గడిచినా ఇప్పటి దాకా అమలు చేసేందుకు ప్రభుత్వం సర్క్యులర్ విడుదల చేయలేదని పేర్కొన్నారు.

## రిజర్వాయర్ లోకి నీటి విడుదల



నీటిని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, డిసెంబర్ 22: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి కమాన్‌పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్ ద్వారా ముత్తారం మండలంలోని శుక్రవారంపేట 2 టీఎంసీ రిజర్వాయర్‌కు అధికారులు ఆదివారం నీటిని విడుదల చేశారు. యాసంగి సాగు కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు గుండారం రిజర్వాయర్ నుంచి శుక్రవారం పేట రిజర్వాయర్‌కు నీటిని వదిలారు. నీటి విడుదల ప్రక్రియను పంజాల కుమారస్వామి గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. రైతులకు పంటలసాగు కోసం నీటిని విడుదల చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

# 'ఖని'లో పూలే అంబేద్కర్ జ్ఞానమాల



పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కోల్‌సిటీ, డిసెంబర్ 22: ఆలిండియా అంబేద్కర్ యువన సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖనిలో పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి హాజరై పూలె, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ఒక్కటే జ్ఞానంను అందిస్తుందనీ, దళిత అణగారిన వర్గాలు అంబేద్కర్, పూలేలను ఆదర్శంగా తీసుకొని చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. ఇంటింటికి అంబేద్కర్ పుట్టాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే భారత ప్రజలకు రక్షణ కవచం గా ఉందన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. పూలే, అంబేద్కర్ జ్ఞానమాలకు శ్రీకారం చుట్టిన సంఘం నాయకులను అభినందించారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు పులి మోహన్, నాతరి రాయమల్లు, కొంకటి లక్ష్మణ్, మంతెన లింగయ్య, బత్తుల శంకర్, ఇరుగురాల కృష్ణయ్య, బూడిద మహేందర్,శనిగరపు రామస్వామి, అంకుశ్, బొందయ్య, అశోక్, శనిగరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న డీపీవో వీరబుచ్చయ్య, డీఎల్పీవో వేణుగోపాల్

## సర్వే పక్కాగా ఉండాలి

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 22: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సర్వే పక్కాగా ఉండాలని డీపీవో వీరబుచ్చయ్య అన్నారు. రాఘవాపూర్‌లో ఇంటింటికీ ఇందిరమ్మ ఇండ్లసర్వే తీరును సంబంధిత అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు అన్ని అర్హతలుండీ, సరిపడా భూమి ఉండేలా చూసి అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. ఆయన వెంట డీఎల్పీవో వేణుగోపాల్, కార్యదర్శి తూము రవీందర్, గుండేటి క్రాంతి, గుండేటి ప్రభాకర్,స్వేత స్వప్న, సిబ్బంది తదితరులున్నారు.

## మల్లన్న గుడి అభివృద్ధికి విరాళాల వెల్లువ

ధర్మారం, డిసెంబర్ 22: ధర్మారం మల్లన్న గుట్టపై ఉన్న పర్వతాల మల్లన్న ఆలయ అభివృద్ధికి దాతలు విరాళాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి మాజీ ఉప సర్పంచ్ వీ. శంకరయ్య- సుగుణ దంపతులు రూ.25,016,వీ. శ్వేతా సుదర్శన్ రూ.5,016, బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన పసుపునుటి అనసూయ- శంకర్ దంపతులు రూ. 5,016, ధర్మారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు చింతపండు నర్సింగం- జలజ రూ.2,016 విరాళాలను ఆలయ కమిటీ చైర్మన్ ఆవుల రాజేశంకు అందజేశారు.



ఆలయ కమిటీ చైర్మన్‌కు విరాళం అందజేస్తున్న శంకరయ్య

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం

రామగిరి, డిసెంబర్ 22: స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియం లో ఆదివారం సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సమావేశం జరిగింది. సెంటినరీకాలనీ సింగరేణి కమ్యూనిటీ హాలులో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు. త్వరలో కమిటీ వేసుకొని రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై తీర్మానం చేసి సింగరేణి ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని వెల్లడించారు.

## దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న మత పెద్దలు

మంథని, డిసెంబర్ 22: స్థానిక సీయోను ప్రార్థన మందిరంలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ వల్లూరి ప్రభాకర్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ దూడ మహేశ్, సంఘ పెద్దలు ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేశ్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో క్రిస్మస్ వేడుకలు

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 22: గోదావరిఖని ఆర్టీసీ డిపోలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ వేడుకలకు డిపో అధికారులు ఎంఎఫ్ సంధ్యారాణి, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, ఇతర అధికారులు లింగయ్య, ఒలి మొహ్మద్ హాజరై క్రిస్మస్ కేక్‌కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఆర్టీసీ డ్రైవర్లు డేవిడ్, చిట్టిబాబు, సిబ్బంది అంజయ్య, అకాశ్, ముస్తాక్, అనిల్, విద్యాకర్, లత, కేకే రాజు, లక్ష్మణ్, సారయ్య, అబ్రహాం, స్టీవెన్, తిరుమల, మోహన్, భూమయ్య, రాంచందర్, టీకే స్వామి ఉన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

జూలపల్లి, డిసెంబర్ 22 : అబ్బాపూర్ గ్రామానికి చెందిన టెక్కం స్రునిక్ జాతీయస్థాయి అండర్-19 వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. నారాయణపేట జిల్లాలో ఈ నెల 10 నుంచి 12 దాకా నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపాడు. ఈ నెల 22 నుంచి 26 వరకు ఏర్పాటు నిర్వహిస్తున్న 68వ ఎస్‌జీఎఫ్ఐ జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా కోచ్ గుర్రం సంపత్‌గౌడ్, సీనియర్ క్రీడాకారులు భూసారపు రవీందర్‌గౌడ్, అమరగాని గంగాధర్, అమరగాని వెంకటేశ్, దామెర కమలాకర్‌రెడ్డి, ఖాజామియా, బొమ్మనవేని సతీశ్, కోడూరి రాజశేఖర్ అభినందించారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు..

వడ్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి కాట జాన్విత జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం దూస రమేశ్, పీడీ మహేందర్ వెల్లడించారు. ఈ నెల 14నజిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి పోటీల్లో జాన్విత ప్రతిభ చూపింది. ఈ నెల 23 నుంచి 25 దాకా మేడ్చల్‌లో నిర్వహించనున్న పోటీల్లో ఆమె జిల్లా తరపున పాల్గొనున్నదని పేర్కొన్నారు. హెచ్ఎం, పీడీ, ఉపాధ్యాయులు జాన్వితను అభినందించారు..

## హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి

యైటింక్లయిన్ కాలనీ,డిసెంబర్ 22: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సింగరేణిలో పని చేస్తన్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ ఉపాధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. పోతన కాలనీ జోన్‌లో మల్లేశం అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నం.22ను గెజిట్ చేసి కార్మికులకు 2013 నుంచి రావాల్సిన హై పవర్ కమిటీ వేతనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బండి ఎల్లక్క, కమల, పద్మ, నగేశ్, రమేశ్, ఓదెలు, వెంకటస్వామి, ప్రకాశ్, సాగర్ల పద్మ, పోచమ్మ, రామగిరి పద్మ, కమలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.